# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 3 - జూలై - 2025 : పేజీలు 8


### అరటి పరిశోధన కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



మిగతా 2లో

### ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- ట్రాఫిక్ నియంత్రణకు 16 నూతన ద్విచక్రవాహనాలను జెండా ఊపి ప్రారంభం
- జిల్లా ఎస్పీ వి రత్న



మిగతా 2లో

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధి,

# ప్రజల సంక్షేమమే సుపరిపాలనలో తొలి అడుగు



మిగతా 8లో

- ✦ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం
- ✦ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ
- ✦ ఏడాది పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు
- ✦ ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

**గార్లదిన్నె జులై 2 మనం న్యూస్ :** ప్రతి ఇంటిలో వారికి ఏ ఏ ప్రభుత్వ సంక్షేమ పథకా లు అందాయి, ఎంత లబ్ధి పొందారు, లభించిన ప్రభుత్వ ప్రయోజనాలు తెలుసు కుంటూ, వారి అభిప్రాయాలను తెలుసు కుంటూ, వారి సమస్యలను వింటూ గ్రామస్థ లతో మామేకమయ్యారు. గ్రామ ప్రజలు అందించిన విశేష ప్రేమాభిమానాలకు, అందించిన ఘన స్వాగతానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రతి

*రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, నిరుపేదల సంక్షేమం సుపరిపాలనలో తొలి అడుగని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన - సుపరిపాలనలో తొలి అడుగు" గడపగడపకు కార్యక్రమాన్ని బుధవారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.*



### కూటమి ప్రభుత్వంలోను ఆగని అక్రమ ఇసుక రవాణా



- అక్రమ ఇసుక రవాణకు కేరాఫ్‌గా మారిన బొమ్మనహాల్ మండలం
- అధికారులు నిద్ర మత్తులో... అక్రమ సంపాదనే లక్ష్యంగా అక్రమార్కుల వ్యాపారం
- ఇల్లు నిర్మాణాల పేరుతో ఇసుకవ్యాపారం
- ఉద్దేహాల్ హగిరిలో జేసీబీల సహాయంతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు
- కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతోనే రవాణా
- అధికారం ఉంటే చాలా చట్టాలు వారికి చుట్టాలుగా మారుతాయా?
- ఇలా అక్రమంగా ఇసుక రవాణా చేపడితే ఎడారిగా మారడం తథ్యం
- హగిరి పరివాహక ప్రాంతాల్లో రైతుల బోర్లు ఇంకిపోతాయి
- ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకాసురులపై దాడులు చేపట్టాలి
- అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలి
- శాఖపరమైన చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వానికి భారీ ఘండి... సంబంధిత అధికారులు నిర్లక్ష్యమే కారణం
- కావున ఇప్పటికైనా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రకృతిని కాపాడాలి
- మండల ప్రజలు కోరుతున్నారు



**బొమ్మనహాల్ జూలై 2 మనం న్యూస్ :** అక్రమ ఇసుక రవాణకు కేరాఫ్‌గా మారిన బొమ్మనహాల్ మండలం. కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో పట్టపగలే యదేచ్ఛగా జేసీబీ ల సహాయంతో పదుల సంఖ్య లో ట్రాక్టర్ ల సహాయం తో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా వారికి

మిగతా 2లో

# ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవలందిస్తున్నాం..

**జయపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**అనంతపురం.జులై 02 మనం న్యూస్ ప్రతినిధి :** తమ ప్రభుత్వం ఎంతో బాధ్య తతో ప్రజలకు సేవలంది స్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేర్కొ న్నారు. ఉరవకొండ నియో జకవర్గం పరిధిలోని కూడేరు మండలం జయపురంలో బుధవారం ప్రారంభమైన సుపరి పాలనలో తొలి అడు గు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తమకూటమి ప్రభుత్వము ఏర్పడి ఏడాది పూర్తయినసందర్భంగా "సుప రిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో తాను ఇంటిం టికీ వెళ్ళి ప్రజలకు తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను తెలియజేస్తున్నా మన్నారు గ్రామంలోని ప్రజలు కూటమి ప్రభుత్వ పనితీరు బాగుందని, తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు., తమది బాధ్యత గల మంచి ప్రభుత్వ మన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్త యిన సందర్భంగా సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్ర మానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సుపరి పాలన తొలి అడుగు పేరుతో ప్రతి గ్రామంలోనూ ఎమ్మెల్యే లు, మంత్రులు ప్రతి పల్లెల్లో తిరుగుతుంటే అద్భుతమైన స్పందన ప్రజల నుండి లభిస్తోం దన్నారు. తాము ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఇది మా ప్రభుత్వం సుపరిపాలన అందించే మంచి ప్రభుత్వమని అంటున్నార న్నా రు. తమ ఆశలు,ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వమని ప్రజలు సం తోషంగా చెబుతున్నార న్నారు. గతంలో అరాచక పాలన వైసిపి ప్రభుత్వం ఉండేదని, ప్రజలను

మిగతా 2లో



### నిబంధనలు పాటించని ప్రైవేట్ కాలేజీలు

- కొన్ని కాలేజీలకు అనుమతి ఒకచోట, నిర్వహణ మరోచోట
- ఇంటర్మీడియట్ బోర్డుతో సంబంధమే లేకుండా జిల్లా కేంద్రంలో చెన్నై ప్రధాన రహదారిలో టీవీ టవర్ సమీపంలో ఒక ప్రైవేట్ జూనియర్‌కళాశాల నిర్వహణ
- ప్రైవేట్ కళాశాలలపై పూర్తి ఆధారాలతో ప్రతిరోజు ఒక కథనం
- నిబంధనలు పాటించని కాలేజీల నివేదికను ఇంటర్మీడియట్ బోర్డుకు పంపుతామంటున్న అధికారులు



**అనంతపురం జూలై 2 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో నిబంధనలు పాటించడం లేదు. ఆర్.ఐ.ఓ కార్యాలయం అందించిన జాబితాలోని వివరాల మేరకు.. కొన్ని కాలేజీలు

మిగతా 8లో

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి




**పుట్టపర్తి, జూలై 02 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈ నెల 10న కొత్తచెరువులోపర్యటించే అవకా శం ఉంది. అయితే ఇంకా అధికా రి కంగా మినిట్ టు మినిట్ అం దాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికా రులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారు లను ఆదేశించారు. బుధవారం

మిగతా 2లో

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జేసీ అభిషేక్ కుమార్, డిఆర్వో విజయసారధి..లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 10న కొత్తచెరువు లో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంది. ఈ పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించామని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రిపర్యటించే ప్రాంతాల్లో ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యల విషయంలో పోలీస్ విభాగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాన్వాయ్ నందు స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అత్యవసర మందులను అంబులెన్స్‌లో సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వై వి ఎస్ శర్మ, డీపీవో సమత, డిఆర్డీఏ పీడి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిసుబ్బారావు,జిల్లారవాణాశాఖ అధికారి జే. శ్రీనివాసులు, డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**పుట్టపర్తి జులై 02 మనంన్యూస్ :** ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన,1, బుల్లెట్ వాహనం, 15 - అపాచి వాహనాలు,5 శక్తి వాహనాలును జిల్లా పోలీసు కార్యాలయంలో పూజలు అనంతరం జిల్లా ఎస్పీ వి.రత్న బుధవారం ప్రారంభించారు. వీటిని డ్రైవ్ చేసే సిబ్బందికి హెల్మెట్ తో పాటు ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. జిల్లాలోని 3, సబ్ డివిజన్ లలోనీ ట్రాఫిక్ నియంత్రణ కోసం హిందూపురం , ధర్మవరం ,పుట్టపర్తి సబ్ డివిజన్లకు ఈ వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. శాంతి భద్రతల సమస్యలు లేదా అవాంఛనీయ ఘటనలు తలెత్తినప్పుడు ట్రాఫిక్ స్తంభించిన సమయాలలో క్లియర్ చేయడానికి ఈ టూవీలర్లు ద్వారా వేగంగా చేరుకొని పరిస్థితులను అదుపు చేయడానికి ఇవి బాగా దోహదపడతాయన్నారు.విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు. అత్యాధునిక టూవీలర్లను జిల్లా పోలీస్ శాఖకు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్త ఐపిఎస్ కి ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, విజయ్ కుమార్ , నరసింగప్ప, శివ నారా యణ స్వామి, ఆదినారాయణ, హేమంత్ కుమార్, కెవి మహేష్, ఆర్ఐలు వలి, మహేష్, ఆర్ యస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవలందిస్తున్నాం..

భయభ్రాంతులకు గురి చేసిందని తెలిపారు. సంక్షేమం అంటే అన్ని పథకాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదని, సంక్షేమం ఇస్తూ అన్ని పథకాలు అమలు చేయడం నాయకుడి లక్ష్యమన్నారు.రూ .3 వేలు ఇస్తున్న పెన్షన్ పెద్ద ఎత్తున రూ.4 వేలకు పెంచి పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి వేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10 వేల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. దీపం పథకం, అన్నా క్యాంటీన్లు ప్రారంభించామన్నారు.. జిల్లాకు సంబంధించి హంద్రీనీవా కాలువని వెడల్పు చేస్తున్నామన్నారు., డిస్ట్రిబ్యూటర్ల పనులు ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తాము బాధ్యతతో ప్రజల కోసం పని చేస్తున్నామన్నారు.ఇంకా చేయలసింది ఎంతో ఉందనీ, జిల్లాకి రుణం తీర్చుకొనునుటకు పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు మంత్రులు అందరం బాధ్యతతో పని చేస్తున్నామన్నారు.గత 5 సంవత్సరాల జిల్లా ప్రగతి గురించి మాట్లాడని నాయకులు, సంఘాలు నేడు అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. కాగాజయపురం గ్రామానికి సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రామానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వము అందజేసే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రశ్నించారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వింటూ వారు అందజేసిన అర్జీలను తీసుకున్నారు. జయపురం గ్రామానికి చెందిన ఎస్.బేబీ ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి చదువుతోంది.ఇటీవల రోడ్డు ప్రమాదంలో బాలిక గాయపడింది. ఆమె కాలికి తగిలిన గాయానికి సుమారు రూ.2 లక్షల ఖర్చు అయ్యిందని బాలిక కుటుంబీకులు మంత్రికి తెలపగా బాధపడుతున్న బేబీని మంత్రి పరామర్శించి మెడికల్ బిల్స్ అందజేయాలని, ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం మంజూరు చేస్తామన్నారు.. ఇంకా ఏమైనా సస్యలు ఉన్నాయా అని మంత్రి అడుగగా బేబీ తల్లి ఎస్.కవితకు వితంతు పింఛన్ కావాలని కోరగా వెంటనే మంజూరు చేయించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకుజిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో



జయపురం గ్రామంలోని 55 మంది రైతులకు 105 రకం కందులను మంత్రి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, లలితమ్మ, జిల్లా,మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అరటి పరిశోధన కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం.జూలై 02 మనం న్యూస్ ప్రతినిధి :** అరటికి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి, పరిశోధన కోసం పరిశోధన కేంద్రం ఏర్పాటుకు జిల్లాలోని తాడిపత్రి మండలం భోగసముద్రం,తలారి చెరువు,వెంకటంపల్లి గ్రామాలలో అనుకూల మైన స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం పరిశీలించారు. అనంతపురం డివిజన్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి లతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.కేంద్ర ప్రభుత్వ అధీనంలో పనిచేస్తున్న భారతీయ బీచ్ సహకారి సమితి లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ పంటల విత్తనాభివృద్ధికి, ముఖ్యంగా అరటికి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి, పరిశోధనకు పరిశోధన కేంద్రం అవసరమన్నారు.ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.అలాగే అనంత పురం జిల్లాలో పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేసిన నేపథ్యంలో ఆయన పలు గ్రామాల స్థలాలను కేంద్ర సంస్థకు అనుకూలమైన విధంగా భూములను పరిశీలించారు. 50 ఎకరాలలో అరటి టిష్యూ కల్చర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. సుమారు నాలుగు గంటల పాటు స్థల పరిశీలన కోసం ఆయన కలియ తిరుగుతూ వివిధ సర్వే నంబర్లలో స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ స్థల పరిశీలన అనంతరం భూమి ఎంపిక కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పరిశోధన కేంద్రం ఏర్పాటులో భాగంగా ప్రభుత్వానికి భూ సేకరణ ప్రతిపాదనలు పంపవలసి ఉన్నందున ప్రస్తుత స్థలాల ప్రాంతాలలో జంతువుల సంచారం, నీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, రోడ్డు వసతి, నేల సామర్థ్యం, వాతావరణ పరిస్థితులు అనుకూలతలపై పరీక్షలు, తదితర అంశాలపై అధ్యయనం చేసి వాటి స్థితిగతులను నివేదిక రూపంలో తనకు సమర్పించాలని ఆదేశించారు. అరటి టిష్యూ కల్చర్ కేంద్రం ఏర్పాటు అయితే ముఖ్యమైన ఆహార పంటగా మెరుగైన కణజాల కల్చర్, అరటి ఉత్పత్తితో పాటు రైతులకు నాణ్యమైన పరిశోధనాత్మకమైన పంట మొక్కను అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా అరటి ఉత్పత్తిని ప్రజలందరికీ అందుబాటులో అరటి కణజాల సంస్కృతి సౌకర్యం కల్పించినట్లు అవుతుందన్నారు. అనంతరం ఊరి చింతల వద్ద ఇటీవల మంజూరు కాబడిన ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ స్థలాన్ని కూడా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలోతాడిపత్రి తాసిల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రామ్మోహన్, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోను ఆగని అక్రమ ఇసుక రవాణా

పర్యావరణచట్టాలు పట్టవు. ప్రభుత్వం నిబంధనలు గాలిలో. అక్రమార్జనే వారి లక్ష్యం. ముడుపులు మోజులోసంబంధితస్థానికఅధికారులు. పట్టపగలే యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజానికం ఆగ్రహం. అధికార పార్టీ నాయకుల అడుగుజాడల్లో అధికారులు. అధికారం ఉందని ఎవరు అడ్డుకోలేరన్న ధీమాతో కొంతమంది ఇసుకాసురులు ఇల్లు నిర్మాణాల పేరుతో రాత్రి పగలు తేడా లేకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తూ మూడుపువ్వులుఆరుకాయలుగా జేబులు నింపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. అక్రమ ఇసుక రవాణా పై నిఘావుంచి అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు,పోలీసులు పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. అడ్డగోలుగా ఇసుకను తోడేస్తూ రవాణా చేస్తున్నారు. ఇప్పటికే మండలం లోని ఉద్దెహల గ్రామ సమీపానగల హగరి నదిలో నీటి ప్రవాహం తగ్గింది.ఇలాంటి పరిస్థితుల్లో ఇసుకను తోడుస్తే పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుంది. ఇలాంటివి ఏమీ పట్టించుకోకుండా రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక లోడ్ తో ప్రధాన రహదారులపై ఇష్టాను సారంగా రవాణా చేపడుతున్నారు. ప్రస్తుతం ఆషాడమాసం ఎక్కువ శాతం గాలులు వీస్తాయి, ఇలాంటి సమయంలో ప్రయాణికులు ప్రధాన రహదారులపై స్కూటర్లు, కాలినడక, ఇతరేతర వాహనాల్లో ప్రయాణిస్తూ ఉంటారు. అలాంటి సమయంలో అక్రమ ఇసుక రవాణా చేపడుతున్న ట్రాక్టర్లకు ఇసుక గాలికి పోకుండా సేఫ్టీ గా పట్టా లాంటి వాటిని కప్పి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన వారు వాటిని తుంగలో తొక్కి, వ్యాపారమే లక్ష్యంగా పూనుకొని పోటా పోటీగా ఇసుక వ్యాపారం చేస్తూ లక్షల రూపా యలు అక్రమ సంపాదన సంపాదిస్తూ ధనార్జన ధ్యేయంగా వ్యాపారం చేస్తున్నారని ప్రజలు ఆరోపి స్తున్నారు. అడ్డుకోవలసిన స్థానిక సంబంధిత అధికారులకు మూడుపులు ముట్టించి యదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారనిబహిరంగంగాచర్చలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి భారీ గండి పడుతుంది, ఇందుకు కారణం అధికారులే అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలానే ఇష్ట రాజ్యాంగ అక్రమ ఇసుక రవాణా చేపడితే ఎడారిగా మారి చుట్టుపక్కల పరివాహ ప్రాంతాలలో రైతుల బోర్లు ఇంకిపోయి రైతులకు నష్టంవాటిలేఅవకాశం ఉంది. కావున ఇప్పటికైనా సంబంధిత అధికా రులు క్షేత్రస్థాయిలో దాడులు నిర్వహించిఅక్రమఇసుకరవాణా చేపడుతున్న ఇసుకాసురులపై ఉక్కు పాదం మోపి శాఖపరమైన చర్యలుతీసుకోవాలనిమండలప్రజలు కోరుతున్నారు.



# పేదరికాన్ని ప్రతి కుటుంబం నుండి దూరం చేస్తాం

**సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం జూలై 2 మనంన్యూస్:** ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమాన్ని గుమ్మగట్ట మండలం కే పి కుంట గ్రామంలో బుధవారం ఆయన ప్రారంభించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు ఆయన వివరించారు. పేదరికాన్ని ప్రతి కుటుంబం నుండి దూరం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పెంచిన రూ.వెయ్యి పించను కలుపుకొని రూ. 4వేలు అందుకొన్న అవ్వా, తాతల్లో ఆనందం అగుపిస్తోందన్నారు. ఇంట్లో బడికివెళ్ళే పిల్లలు ఎంత మంది ఉంటే అందరికీ ఏడాదికి ఒక్కరికి రూ.13వేలు చొప్పున తల్లికి వందనం అందుకున్న తల్లుల్లో పట్టలేనంత సంతోషం కానవస్తోందన్నారు. అదే విధంగా ఏడాదికి 3 ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందుకునే ప్రతి గృహిణిలో కూటమి ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం వెల్లివిరుస్తోందన్నారు. పల్లె పండుగ పేరుతో నిర్మించిన గోకులం షెడ్లు, సిమెంట్ రోడ్లు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాల్లో ఏడాదికి రూ. 20వేలు ఆర్థిక సాయం త్వరలో అందుతుందన్నారు.సబ్సిడీపైసూక్ష్మసేద్య పరికరాలు రైతులకు అందిస్తున్నామన్నారు. సబ్సిడీతో అందుతున్న ఇతరత్ర అంశాలు అన్నదాతల్లో సంతోషాన్నిస్తున్నాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తీసుకొంటున్న శ్రద్ధ ప్రజల్లో నమ్మకాన్ని నింపిందన్నారు. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే నల్ల చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేయటంతో తమ భూములు సురక్షితమనే విశ్వాసం, సంతృప్తి రైతుల్లో అగుపిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏడాది కాలంలో ప్రజలు ఊహించినదానికంటే ఎక్కువ సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న సందర్భములో ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉంటూ ఆశీర్వదించాలని కాలవ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, కెపి కుంట రామ,సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# వర్షంలోనే ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు వింటూ ముందుకు సాగిన ఎమ్మెల్యే

- స్వచ్ఛమైన తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడటం మా బాధ్యత ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
- ప్రతి గ్రామంలోను ఇంటింటికి కుళాయి ఇచ్చి నీళ్లు అందిస్తాం



**కళ్యాణదుర్గం జూలై 02 మనం న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వచ్చే నాలుగేళ్లలో చేపట్టబోయే అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని అక్కడే పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మండల పార్టీ అధ్యక్షుడు టీఆర్ తిప్పేస్వామి మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్ మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్ హనుమంతరెడ్డి ధనుంజయ నాయక్ రామరాజునగేష్‌యాదవ్ ప్రభాకర్ రెడ్డి సర్పంచులు కుమార్ చెన్నకేశవ ఎంపీటీసీ లింగప్ప సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి గ్రామ కమిటీ అధ్యక్షుడు కే మహేష్ మాజీ కన్వీనర్ ఈరన్న మాజీ సర్పంచులు కే గోవిందరెడ్డి గురుప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్ సీవీరేష్ డీలర్లు తిప్పేస్వామి కదిరిప్ప టీడీపీ సీనియర్ నాయకులు మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొనగా గ్రామస్థులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు అనంతరం గ్రామంలోనూతనంగాఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును ప్రారంభించారు. స్థానిక నాయకులతో కలసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి అక్కడే సంబంధిత అధికారులను పిలిచివారిసమస్యలనుపరిష్కరించాలని ఆదేశించారు.విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయాలని, ఇంటి ముందు చేతికి అందే ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ మార్చాలని సీసీ రోడ్లు వేయించాలని విడో పింఛన్లు కొత్త పింఛన్లు మంజూరు చేయించాలని గ్రామస్థులు కాలనీ వాసులు ఎమ్మెల్యేకి విన్నవించగా వెంటనేసంబంధిత అధికారులకు చెప్పి వాటిని పరిష్కరించమని ఆదేశించారు

# హామీలపై చంద్రబాబు దాటవేత

**బీసీలకు 50 ఏళ్ల పెన్షన్ హుళక్కే - సూపర్ సిక్స్ అట కేక్కాయి - కూటమి మోసాలపై మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ ఫైర్**



**సోమందేపల్లి టౌన్ జూలై 2 మనం న్యూస్ :** ప్రజలకు వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం వాగ్దానాలను మరిచి ప్రజలను మోసగిస్తున్న వైనంపై మాజీమంత్రి ఉషశ్రీ చరణ్, మండల వైసీపీ నేతలుచంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బుధవారం సోమందేపల్లి లోని అంబేద్కర్ సర్కిల్లో రీకాల్ చంద్రబాబుకార్యక్రమాన్ని నిర్వహించారు. కన్వీనర్ గజేంద్ర, జెడ్పిటిసి డిసి అశోక్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ ప్ల కార్డులు చేత బుని నిరసన తెలియజేశారు. చంద్రబాబుతో సహా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అటకూ ఎక్కాయి అన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, కుటుంబంలోని ప్రతి ఆడపిల్లకు 1500, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పైగా గడుస్తున్న ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకపోవడంతో వైసిపి పార్టీ తమ అధినేత జగన్ నాయకత్వంలో జిల్లా పట్టణ మండల పంచాయతీ పరిధిలో ఉధృతస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతేగాక ఏడాది పాలనలో పలువురు వైసిపి నేతలను మానసికంగారాజకీయపరంగా వృత్తిపరంగా హింసిస్తూ, వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ పైసాచికానందాన్ని పొందుతున్నారని ఎద్దేవ చేశారు. హామీలను నెరవేర్చడం చేతకాకపోతే ప్రభుత్వం దిగిపోవాలన్నారు. వైఎస్సీపీ కార్యకర్తలపై వేధింపులు ఆపాలన్నారు. గ్రామాలలో వర్గ వైశ్యామ్యాలు, ఆధిపత్య పోరుచూపిస్తూసామాన్యులనుకేసులలో ఇరికించడం ఎంతవరకు సబబు అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామన్నారు. పెనుగొండలో మంత్రి ప్రారంభోత్సవాలు, శిలాఫల కాలు ఆవిష్కరించడం, తమ అధినేత జగన్ ను తిట్టడం మానుకోకపోతే పెనుగొండ ప్రజలు భవిష్యత్తులో తగురీతిలో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పిటిసి డిసిఅశోక్, సోమందేపల్లి పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మాదన గట్ట మంజు, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, సోమందేపల్లి సర్పంచ్ గంగాదేవి నరసింహామూర్తి, ఉప సర్పంచ్ వేణు, డిసిమారుతి,బ్రహ్మసముద్రం సర్పంచ్, పరంధామ, మండ్లి సర్పంచ్ కిష్టప్ప, నాగేనేని చెరువు సర్పంచ్ ఆంజనేయులునాయక్, పెనుగొండ వైసీపీ మహిళా అధ్యక్షురాలు నాగమణితో పాటు పలువురు ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల ఆందోళన వద్దు.. అవగాహన ముఖ్యం

- క్షయవ్యాధి నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి
- అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**అనంతపురం జూలై 02 మనంన్యూస్ ప్రతినిధి:** జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని అనంతపురం అర్బన్ఎమ్మెల్యేదగ్గుపాటిప్రసాద్ పిలుపునిచ్చారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి నివారణ, చికిత్సవిధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చిన ప్రజలు, సందర్శకులు, అధికారులు,టీడీపీ నేతలతో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ఆమె ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ఆందోళన వద్దని, అవగాహన ముఖ్యమన్నారు.క్షయ వ్యాధిని నిర్మూలించాలంటే ముందుగా వ్యాధిగ్రస్థులను గుర్తించి సరైన వైద్యం చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందేలా చూడాలన్నారు. వ్యాధిగ్రస్థులకు ప్రతీ నెల కేంద్ర ప్రభుత్వం రూ.వెయ్యి చొప్పున సాయం అందిస్తోందన్నారు. ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార కిట్స్ పంపిణీ చేసేందుకు తాను తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గంగారాం, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్. ఎన్. మూర్తి, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కొండన్న, క్షయ వ్యాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీ భవిష్యనిధి ఖాతా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యు.టి.ఎఫ్ నేతల డిమాండ్**

**అనంతపురం జూలై 02 మనంన్యూస్ప్రతినిధి :** ఉపాధ్యాయుల జడ్పీ భవిష్య నిధి ఖాతా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, సీనియర్ నాయకులు నారాయణ స్వాములు కోరారు. బుధవారం అనంతపురం జడ్పీ కార్యాలయ ఏ.ఓ.లు షబ్బీర్ మియాజ్, విజయ భాస్కర్ రెడ్డిలతో కలసి జడ్పీ సీఈఓకు వినతిపత్రం సమర్పించారు.ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల భవిష్యనిధి పే స్లిప్ ల సమాచారం 2021 వరకు మాత్రమే అప్డేట్ లో ఉన్నదన్నారు..అది కూడా ఒక్కో సారి డిస్ప్లే కావడం లేదన్నారు.. దానిని సరిదిద్దాలని కోరారు. చిత్తూరు,కడప,కర్నూలు జిల్లాల్లో ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాలు 2025 జూన్ వరకు అప్డేట్ లో ఉన్నాయన్నారు.. కావున ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాలను కూడా వెంటనే అప్డేట్ చేయాలని కోరారు. అనామత్ ఖాతాలో ఉన్న సొమ్మును ఉపాధ్యాయుల టోకెన్ నెంబర్ల ఆధారంగా సంబంధిత డీడీఓ ల ద్వారా తెప్పించుకొని వారి ఖాతాలకు వెంటనే జమ చేయాలని కోరారు. ఉపాధ్యాయుల భవిష్య నిధి లోన్, పార్ట్ ఫైనల్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు.. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాలను ఎటువంటి తప్పులు లేకుండా రాష్ట్ర కార్యాలయానికి పంపి వారి భవిష్య నిధిని, సమయానికి వారి ఖాతాలలో జమ చేయడానికి కృషి చేయాలని కోరారు. యు.టి.ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ పక్షాన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారికి నాయకులు వినతిపత్రం సమర్పించారు.



# మడకశిరలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం

– ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఎంపి పార్థసారథిలు



**మడకశిర,జులై 02,మనంన్యూస్:** ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంనకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,హిందూపురం ఎంపి బికె పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్రకార్యదర్శిడాక్టర్ శ్రీనివాస్ మూర్తి,తదితరులు పార్టీ శ్రేణులతో కలసి శ్రీకారం చుట్టారు.మడకశిర మండలంలోని పంచాయతీ కేంద్రమైన చందక చర్ల గ్రామంలో వారు సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన మంచిని ప్రజలకు వివరిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను గ్రామస్తులకు వారు స్పష్టంగా వివరించారు. భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు. ప్రభుత్వంఅందిస్తున్నఅభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందుతున్న సదుపాయాలు, పథకాలపై ఎమ్మెల్యే, ఎంపీలు ఆరా తీశారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని వారు ఆదేశించారు. ప్రజల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకోవడం, వారిని మరింత ప్రోత్సహించే అవకాశాలు తెలియజేస్తూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వట్టేబెట్ట గుడ్డగుర్కిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంకు శ్రీకారం

– రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత కన్వీనర్ పాండురంగప్ప

**రొళ్ల,జులై 02,మనంన్యూస్:** రొళ్ల మండలం వట్టే బెట్ట,గుడ్డగుర్కి గ్రామాల్లో బుధవారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగులు కార్యక్రమంను ప్రారంభించినట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివం పాండురంగప్ప తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు రొళ్ల మండలంలో సుపరిపాలనకు తొలి అడుగులు కార్యక్రమంలో భాగంగా ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో జరిగిన అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాలు,భవిష్యత్తులో చేపట్ట బోయే కార్యక్రమాలుతో కూడిన కరపత్రాలనుఇంటింటావెళ్లిప్రజలకు అందిస్తూ వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన నేడు గురువారం రొళ్లకు ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు,ఎంపిబికె పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు ఆధ్వర్యంలో సుపరి పాలనకు తొలి అడుగులు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గురుమూర్తి, మండలకన్వీనర్ జికె ఈరన్న,మాజీ కన్వీనర్ దాసిరెడ్డి నాయకులు రవికుమార్,రామకృష్ణ,మారుతి,నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుండుమల వైసీపీకి చెందిన దళిత మంజునాథ్ పై అక్రమ కేసు బనాయించడం సిగ్గుచేటు

– వైఎస్ఆర్సీపీ మడకశిర సోషల్ మీడియా కన్వీనర్ మాలేగౌడ



**మడకశిర,జులై 02,మనంన్యూస్:** మడకశిర మండలం,గుండుమల గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన దళిత మంజునాథ్ పై పోలీసులు అక్రమ కేసు నమోదుచేసి జైలుకు పంపించడం సిగ్గుచేటని వైఎస్ఆర్సీపీ మడకశిర నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గౌడనహళ్లి మాలేగౌడ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం విలేకరులతో అయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డిఏ కూటమి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలు మేనిఫెస్టో ప్రకటించిన విషయం తెల్సిందేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడచినప్పటికి కూటమి ప్రభుత్వం అమలు పర్చకపోవడంతో దీన్ని ఆధారంగా గుండుమలకు చెందిన వైసీపీ దళిత మంజునాథ్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో మెసేజ్ పెట్టిన మాత్రాన అధికార పార్టీ టిడిపి నాయకులు సూచనలు మేరకు మడకశిర పోలీస్ స్టేషన్‌లో మంజునాథ్ పై కేసు బనాయించి జైలుకు పంపించడం తీవ్ర అన్యాయమని దీన్ని వైసీపీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు.కూటమి నాయకులు వైసీపీ శ్రేణులపైతప్పుడుకేసులు పెట్టించడం మానుకోవాలని లేని పక్షంలో మా పార్టీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతామని అయన వివరించారు. అధికార పార్టీ నాయకులు అనవసరంగా వైసీపీ శ్రేణులు పై తప్పుడు కేసులు బనాయిస్తూ జైలుకు పంపిస్తే మాత్రం చూస్తూ ఉరుకునేదిలేదని అయన హెచ్చరించారు.గుండుమల వైసీపీ దళిత నాయకుడు మంజునాథ్ కుటుంబానికి అన్నివిధాలుగా వైఎస్ఆర్సీపీ అండగా ఉంటుందని సోషల్ మీడియా కన్వీనర్ గౌడన హళ్లి మాలేగౌడ్ భరోసా నిచ్చారు.

# తమ్మడేపల్లిలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శన : ఎంపీడీఓ రామారావు

**అమరాపురం,జులై 02,మనంన్యూస్:** అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన తమ్మడేపల్లి చెరువు సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను బుధవారం అమరాపురం ఎంపీడీఓ డి.రామారావు సందర్శించారు. స్థానిక సర్పంచ్ శ్రీమతి గిరిజమ్మ సదానందగౌడ, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి ఈరన్న లు కలసి ఎస్డబ్ల్యూ పిసి కేంద్రంను వారు పరిశీలించారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ లేగసీ వేస్ట్,గర్బాజీ హీప్స్ తొలగింపు,చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో వర్మీ కంపోస్ట్ తయారు చేయడం,గ్రామాల్లో ఇంటి నుంచి చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టాలని గ్రీన్ అంబాసిడర్ (పరిశుద్య కార్మికులు)లకు ఎంపీడీఓ రామారావు పలు సూచనలు,సలహాలు నిచ్చారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో తుచా తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా పెట్టుకునే



విదంగా ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా కృషి చేయాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

▪ ముట్టాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం ▪ సబ్సిడీతో విత్తన కందులు పంపిణీ ▪ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత




**ఆత్మకూరు జూన్ 3 మనం న్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని ముట్టాల గ్రామంలో గ్రీన్ కో కంపెనీ నిర్మాణం చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు కంపెనీ తో మాట్లాడి ముట్టాల ప్రజలకు శుద్ధి జలాల అందించాలని ఉద్దేశంతో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం గ్రామం లోని సచివాలయంలో విత్తన కందులు పంపిణీ చేశారు ప్రాంగణంలో చెట్లు నాటారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను అనేక విధాలుగా ఆదుకుంటుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు గురు గోరుడిండ్ల గ్రామంలో ఎమ్మెల్యే మేనమామ అయిన క్రీస్తు శేషులు అంజయ్య వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు ఆత్మకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్లు టిడిపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు పార్టీ అభివృద్ధికి అందరూ సమన్వయంతో పాటుపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు బాలాజీ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తుంది

వ్యవసాయ అధికారిల లోకేశ్వర్ రెడ్డి




**నంబుల పూలకుంట జులై 2 మనం న్యూస్ :** మండలపరిధిలో గౌకనపల్లి,తూర్పునడింపల్లి పంచా యతీలలో మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర్ రెడ్డి ఖరీఫ్-2025 సంబంధించి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మేకల వెంకటరమణ సాగుచేసిన వేరుశనగ పొలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ముందస్తుగా విత్తిన వేరుశనగ పొలం 30 - 40 రోజుల పూత దశలో ఉన్నది.రైతులఅందరితోకలిసి పొలం పరిశీలించిన పిదప ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రసం పీల్చు పురుగులతో పాటు, ఆకు ముడత పురుగు ఉండటం గమనించారు. రసం పీల్చు పురుగులైన తామర పురుగు, పేను బంక, ఆకుపచ్చదోమ తో పాటు ఆకు ముడత పురుగు ఉండటం గమనించాము. నివారణకై ఇమిడా క్లోప్రిడ్ 60 మిలీ/ 200 లీటర్ల నీటికి మరియు నొవల్యూరన్ 200 మి లీ/ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి. అలాగే అక్కడక్కడ సూక్ష్మ పోషక పదార్థాలైనటువంటి జింక్ మరియు పొటాషియం లోపం ఉన్నట్టు గమనించితిమి, జింక్ లోప నివారణకై 400 గ్రాములు జింక్ సల్ఫేట్ 200 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. అలాగే పొటాషియం లోప నివారణకై పొటాషియం క్లోరైడ్ 1-2 % 2 మి లీ/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అలాగే నేల ఆరోగ్యం, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, పశువుల ఎరువు వాడకం, ఎరువు పురుగుమందుల యాజమాన్యం పై పూర్తి అవగాహన ఆయా రైతులలో కల్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకృష్ణ నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

# ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోయిన కిడ్నీ, పేగు, ప్లీహం

- పదివేల మందిలో ఐదుగురికే వచ్చే డయాఫ్రమాటిక్ హెర్నియా
- పుట్టుకతోనే ఉన్నా.. లక్షణాలు బయటపడితేనే గుర్తించే అవకాశం
- విజయవంతంగా శస్త్రచికిత్స చేసి నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు




**అనంతపురం, జులై 02 మనంన్యూస్ :** పదివేల మందిలో ఐదుగురికి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన డయాఫ్రమాటిక్ హెర్నియా అనే సమస్యఅనంతపురంలోఒక యువకుడికి వచ్చింది. అతడు తీవ్రమైన కడుపునొప్పి, ఎద భాగంలో నొప్పి, ఊపిరి అందకపోవడం, మూడు రోజులుగా వాంతుల లాంటి సమస్యతో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. అతడికి తగిన వైద్య పరీక్షలు చేసి, సమస్య ఏంటో తెలుసుకుని, చికిత్స చేసిన ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఆ యువకుడికి సీఈసీటీ పరీక్ష చేస్తే అసలు విషయం తెలిసింది. అతడు ఎడమవైపు డయాఫ్రమాటిక్ హెర్నియాతో బాధపడుతున్నాడు. అతడి పొట్ట, ప్లీహం, ఎడమవైపు కిడ్నీ, పేగులు అవన్నీ కూడా ఎద భాగంలోకి వెళ్లిపోయాయి. సాధారణంగా గుండె, ఊపిరితిత్తులు ఉండే ఎద భాగాన్ని పొట్ట నుంచి వేరు చేయడానికి డయాఫ్రం అనే ఒక పొర ఉంటుంది. కానీ, ఈ రోగిలో పుట్టుకతోనే అది సరిగా ఏర్పడకపోవడంతో ఇవన్నీ ఎడమవైపు ఊపిరితిత్తి వైపు వెళ్లిపోయాయి. ఫలితంగా ఊపిరితిత్తి కుచించుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందని పరిస్థితి ఏర్పడింది. దాంతో పాటు పొట్ట భాగంలో కొంత గ్యాంగ్రిన్ ఏర్పడే లక్షణాలు కూడా కని పిం చాయి .దాంతోఅతడికి అత్యవ సరంగాశస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. అందులోభాగంగా తెరిచిచూస్తే పొట్ట, ప్లీహం, ఎడమవైపు మూత్రపిండం, కొంత పేగు భాగం అన్నీ ఎడమవైపు ఎదలోకి వెళ్లిపోయాయి. పొట్టభాగం మెలితిరిగిపోయింది. దాన్ని ముందుగా సరిచేసి, తర్వాత ఎడమ కిడ్నీని, లోపలకు వెళ్లిన పేగులనుఅన్నింటినీమళ్లీ యథాస్థానంలో ఉంచాం. ప్లీహం మాత్రం పూర్తిగా మెలితిరిగి పోవడంతో దాన్ని తొలగించాల్సి వచ్చింది. డయాఫ్రంను కూడా రెండు పొరలుగా రిపేర్ చేశాం. శస్త్రచికిత్స తర్వాత రోగిని రెండు రోజులు ఐసీయూలో ఉంచి గమనించాం.ఐదురోజులతర్వాత ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధారణ పరిస్థితికి చేరు కోవడంతో అప్పుడు డిశ్చార్జి చేశాం. ఏమిటీ డయాఫ్రమాటిక్ హెర్నియా? డయాఫ్రమాటిక్ హెర్నియా అనేది పుట్టుకతోనే వచ్చే సమస్య. ఇది అత్యంత అరుదైనది. పదివేల మందిలో కేవలం ఐదుగురికి మాత్రమే వచ్చే ఇబ్బంది ఇది. అయితే, దీనికి సంబంధించిన లక్షణాలు చిన్నతనంలోనే గమనిస్తే చిన్నవయసులో చాలా సులభంగా శస్త్రచికిత్సతో నయం చేయొచ్చు. కానీ ఈ కేసులో తల్లిదండ్రులు గమనించుకోకపోవడంతో 20 ఏళ్ల వయసు వచ్చి, ఆ తర్వాత లక్షణాలు ఉన్నట్టుండి తీవ్రతరం కావడంతో ఇప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈ సమస్య ఒకవైపు లేదా రెండు వైపుల కూడా ఉండచ్చు. ఈ సమస్య లక్షణాలు ఏదో వ్యాధివల్ల వచ్చాయని కూడా పొరపాటు పడే అవకాశం ఉంది. కానీ, దీన్ని గుర్తించడమే కీలకం. ఎవరికైనా ఎద భాగంలో తీవ్రంగా నొప్పి వస్తూ, శ్వాస తీసు కోవడం ఇబ్బంది అయినా, వాంతులు అవుతున్నా, కడుపునొప్పి వస్తున్నా.. ఇలాంటి లక్షణాలన్నీ కలిపి వస్తేమాత్రంవెంటనేవైద్యులకు చూపించి శస్త్రచికిత్స చేయించాలి.ఇలాచేయించకుండా వదిలేస్తే శరీరం లో కణజాలాలు చనిపోతూ.. చివరకు ప్రాణాపా యంసంభవించేప్రమాదంఉంటుంది. ఊపిరి తిత్తుల్లోకి ఇతర అవయవాలు చొచ్చుకుపోవడంతో అదిరోజురోజుకూచిన్నగాఅయిపోతుంది. అందు వల్లలక్షణాలుకనిపించగానేఎలాంటి ఆలస్యం చేయ కుండా తగిన వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి" అని డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ సూచించారు.

# పురములో వైసిపి జెండా ఎగరాలి

పురం వైసిపి నాయకులకు సూచించిన జగన్ మోహన్ రెడ్డి



**హిందూపురం జూలై 02 మనంన్యూస్ :** హిందూపూర్ నియోజక వర్గంలో వైసిపినీ బలోపేతం చేస్తూ రాబోవు ఎన్నికల్లోపురంలోవైసిపి జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానిక వైసీపీ నాయకులకు సూచించారు,ఈ సందర్భంగా (విజయవాడ) తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం లో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సమక్షం లోజరిగిన రాష్ట్రస్థాయి వైసిపి యువజన విభాగం సమీక్ష సమావేశానికి హిందూపురం నుండి రాష్ట్ర వైసీపీయువజనవిభాగంజనరల్‌సెక్రెటరీ ముద్దిరెడ్డి పల్లి చంద్రశేఖర్ రెడ్డి, హిందూపూర్ నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షుడు మనోజ్ జూలియట్ (మింటు) హాజరైనారు, సమీక్ష సమా వేశంఅనంతరం ప్రత్యేకంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితోమర్యాద పూర్వ కంగా కలిశారు,బాగున్నారా పార్టీ ఎలా ఉందని భుజంపై తట్టి ఆప్యాయంగా పలకరిస్తూ నియోజ కవర్గం లోవైసిపి ఇంచార్జ్ దీపిక ఆధ్వర్యంలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలోకలియతిరిగి గతవైసీపీ ప్రభు త్వంలోచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు.ప్రస్తుతం ఎన్డీఏప్రభుత్వంలోజరుగుతున్నఅవినీతి అక్రమాలు. అరాచకాలను ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనిజగన్మోహన్ రెడ్డి సూచించినట్లు చంద్రశేఖర్ రెడ్డి, మనోజ్ జూలియట్( మింటు) తెలి పారు.త్వరలో జరగబోవు మున్సిపల్,సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు విరివిగా గెలిచే విధంగా కృషి చేయాలనిఈ ఎన్ని కలవిజయమే29లోజరిగేఅసెంబ్లీఎన్నికల విజయా నికి దోహదపడతాయనిజగన్మోహన్ రెడ్డి తెలిపారని వారుపేర్కొన్నారు,పార్టీఅధిష్టానంఆశయానికి అను గుణంగావైసీపీబలోపేతానికితమవంతు కృషి చేస్తా మనిజగన్మోహన్‌రెడ్డితోపేర్కొన్నట్లు వారు తెలిపారు.

# సూపరిపాలనలో తొలి అడుగు

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం



**హిందూపురం జూలై 02 (మనం న్యూస్):** శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభించారు. సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తేదేపా నాయకులు పూజా కార్యక్రమం తరువాత కార్యక్రమం ప్రారంభించారు.ఇంటింటికి తిరిగి కరపత్రాల పంచారు.సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. కూటమి ప్రభుత్వము యేడాది కాలంలో చేసిన ప్రతి పని గురించి ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నాము. ఇలాంటి సమయంలో చేసిన సంక్షేమం గురించి అందించిన పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి తెలియ చేశారు.రానున్న నాలుగేళ్లలో మరింత సంక్షేమ ఫలాలు అందాంచాలని ఆశయంతో వున్నామని వివరించాల న్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు ,బాలాజీ, మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్అనిల్‌కుమార్,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ అశ్వర్థ నారాయణ రెడ్డి,నాగరాజు, అంజప్ప,బేవినహల్లిఆనంద్,పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, మంగేస్, విజయలక్ష్మి ,మాజీ సర్పంచ్ చెన్నమ్మ, వేంకట లక్ష్మి, పులకుంట సర్పంచ్ మంజునాథ తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తది తరులు పాల్గోన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

– ఎమ్మెల్యే ఎంపి మాజీ ఎమ్మెల్సీలు



**మడకశిర,జులై 02,మనంన్యూస్:** మడకశిర మండలం,చందకచర్ల శ్రీ ఆంజనేయస్వామికిబుధవారంఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,ఎంపి బికె పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు ప్రత్యేక పూజలను జరిపించారు.మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.అనంతరం సుపరిపాలన తొలి అడుగు కార్య యక్రమానికి వారు శ్రీకారం చుట్టారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంకార్యక్రమాలు,భవిష్యత్తులోచేపట్టేకార్యక్రమాలతో కూడిన కరపత్రాలు పంచుతూఇంటింటావెళ్లివారు ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో మం డల కన్వీనర్‌నాగరాజు,మాజీమండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మడకశిర ఏరియా అస్పత్రిఅభివృద్ధికమిటీ సభ్యులు టిడి పల్లి మంజునాథ్ గౌడ్,స్థానిక నాయ కులు క్రిష్టప్ప,అంజనేయులు,అశోక్,రెడ్డి, ,పార్టీ శ్రేణులు,ప్రజలు పాల్గొన్నారు



# నూతన మండల కన్వీనర్‌ను సన్మానించిన తెలుగు తమ్ముళ్లు



**డి హిరేహాల్ జూన్ 2 మనంన్యూస్ :** నూతన మండల కన్వీనర్ కదలూరు మోహన్ రెడ్డి ని తెలుగు తమ్ముళ్లు పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలుగా అండగా ఉండాలని ఆయన కోరారు అనంతరం మండల కన్వీనర్ మాట్లాడుతూ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరినీ తమ అన్నదమ్ముల భావించి ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మా కాశి వెంకటేశులు మాకాసి మల్లయ్య మీసేవ మారన్న బోయ నాగ మకాసి బసవరాజ్ రామకృష్ణ పాల్గొన్నారు

# వైఎస్ జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్



**అనంతపురం, జులై 02 మనంన్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ కలిశారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బుద్ధుని ప్రతిమను అందజేశారు. సాకే చంద్రతో పాటు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై నాయకులను జగన్ దిశానిర్దేశం చేశారు. పార్టీలో యువజన విభాగం ఎంతో కీలకమని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా యువజన విభాగాన్ని పటిష్టం చేయాలని, కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని జగన్ భరోసా ఇచ్చారు.

## కదిరిలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం

- చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి
- కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్



**కదిరి జూలై 2 మనంన్యూస్:** కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి పట్టణంలోని 29,30 వార్డులలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ క్లస్టర్ ఇంచార్జ్ రమణ చాంద్ భాషా ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ చంద్రబాబుతోనేరాష్ట్రంఅనీవిధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్శేఖర్రెడ్డి .మహబూబ్ పిరా .గంగ రత్నమ్మ . నాయుడు. పాల్గొన్నారు

## స్కూల్ ఆయాలకు పెండింగ్లో ఉన్న నాలుగు నేలలు జీతాలు చెల్లించాలి

ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్



**హిందూపురం జూలై 02 (మనం న్యూస్)** : హిందూపురం పట్టణంలోని ఎంజీఎం హై స్కూల్ నందు ఏఐటియుసి అనుబంధ స్కూల్ ఆయాలు మరియు స్వీపర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన వినోద్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు నెలలు స్కూల్ ఆయాలకు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వారి ఖాతాల్లోకి జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, స్కూల్ ఆయాలు అశ్విని, మాబున్ని, మునిరత్న, రేష్మ పాల్గొన్నారు.

## యువతి మిస్సింగ్

– తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు



**తనకల్లు,జులై 02 మనంన్యూస్ :** పూలకుంటపల్లి గ్రామానికి చెందిన జి. మల్లీశ్వరిఅనే22ఏళ్ల యువతి కనబడటం లేదని కుటుంబ సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాలు: మల్లీశ్వరి కి నాలుగు సంవత్సరాల క్రితం కర్ణాటకరాష్ట్రం,చింతామణి తాలూకాలోని బిజీగనహళ్లి గ్రామంలో వివాహం జరిగింది. ఆమెకు ఒక చిన్న కుమారుడు ఉన్నాడు.మల్లీశ్వరి తన పుట్టినిల్లు అయిన పూలకుంటపల్లికి వచ్చింది. అనంతరం ఆమె "ఆసుపత్రిలో చూపించు కోవాలని" చెప్పి మొలకల చెరువుకి వెళ్లింది. అయితే తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు మరియు బంధువులు చుట్టుపక్కల ప్రదేశాల్లో విస్తృతంగా గాలించినా ఆమె ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో ఆమె తల్లి శ్రీమతి రమాదేవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. జి. మల్లీశ్వరి ఆచూకీకి సంబంధించి ఏవైనా సమాచారాన్ని గలవారు ముందుకు వచ్చి తెలియజేయవలసిందిగా పోలీస్ శాఖ అభ్యర్థిస్తోంది. అందించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది.

## ప్రాథమిక పాఠశాలకు తాళం వేసి నిరసన చేపట్టిన గ్రామస్తులు



**డి.హిరేహాల్ జూన్ 2 మనం న్యూస్ :** మండల పరిధిలోని మల్పనగుడి గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు తాళం వేసి నిరసన చేపట్టారు. ఆ ప్రాథమిక పాఠశాల యందు 103 మంది విద్యార్థులకు గాను ఒకే ఉపాధ్యాయుడు విద్యాబోధనలో బోధిస్తుం డడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలే సర్కారు బడిలో చదువుతారు. మరి పేద పిల్లలంటే అధికారులకి ఎందుకింత వివక్ష. ప్రభుత్వం అందించే కూడు, గుడ్డ, టెక్ట్స్ బుక్స్, మంచి బ్యాగులు ఇస్తే సరిపోతుందా, నాణ్యమైన విద్య అందుతుందా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నల వర్షం కురిపించారు.ఇలా అయితే విద్యార్థులు విద్య పట్ల ప్రతిభను కనపర చడం ఎలా? ఒక ఉపాధ్యాయునిచే అన్ని పాఠ్య పుస్తకాలను బోధించడం ఎలా జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై మండల విద్యాధికారికి పలుమార్లు ఉపాధ్యాయ కొరతపై వినతి పత్రాలు అందజేసిన ఫలితం శూన్యమని అన్నారు.కర్ణాటకకు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల ప్రాంతమని మండల విద్యాధికారికి విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యా భవిష్యత్తును కలగజేసి దాన్ని నాణ్యమైన విద్య అందేలా చూడాలని ఆ గ్రామ ప్రజలు,గ్రామ నాయకులు విద్యార్థి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుద్రేశ్ తిమ్మప్ప ఎస్ఎంసి చైర్మన్ ఉమేష్ దుర్గన్న గ్రామస్తులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

- 103 విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయులా..!?
- మండల విద్యాధికారికి పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు
- పేదల బడి పిల్లలపై అధికారులకు ఎందుకింత వివక్ష
- యూనిఫామ్, బ్యాగ్స్,టెక్ట్స్ బుక్స్ ఇస్తే చాలా?
- నాణ్యమైన విద్య అందుతుందా?
- పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి నాణ్యమైన విద్యను అందించాలి
- తల్లితండ్రులు విజ్ఞప్తి

## లోహిత ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని ఆపండి



తహసిల్దార్కు వినతి పత్రం అందజేసిన మండల నాయకులు

**డి హిరేహల్ జూలై 2 మనం న్యూస్ :** మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ సమీపాన ఏర్పాటు చేయనున్న లోహిత ఫార్మా కెమికల్ ఫ్యాక్టరీని తక్షణమే ఆపాలని మండల కేంద్రం,కాదలూరు మోహన్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు డిప్యూటీ తహసిల్దార్ సురేష్,ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ కాలుష్య భరితమైన లోహిత ఫార్మా కంపెనీ వలన రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యం భారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ మేరకే ప్రజల ఆరోగ్యం కొరకే నేడు ఫిర్యాదు ద్వారా అధికారులకు తెలియజేశామన్నారు.కావున తక్షణమే లోహిత ఫార్మా కంపెనీ పరిశ్రమకు సంబంధించిన అనుమతులను రద్దు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మకాశి వెంకటేశులు ఓబులాపురం గ్రామ అధ్యక్షులు తాయప్ప సోమను గౌడ బించబసప్ప బోయ నాగ మీసేవ మారిన మాజీ సర్పంచ్ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు ప్రజా సేవకు అనూహ్య స్పందన

– పండగ వాతావరణంలో ప్రారంభమైన ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు – కదిరి ఎమ్మెల్యే కందికుంట

**కదిరి జూలై 2 మనం న్యూస్:**
పండగ వాతావరణంలో ప్రారంభమైన ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు.కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి లో నిర్వహించిన ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. ప్రతి ఇంటిలోను మహిళలు వృద్ధులు, తల్లుల ముఖంలో చిరునవ్వు తో పాటు కూటమి ప్రభుత్వంపై నమ్మకం కనిపిస్తోందన్న ఎమ్మెల్యే కందికుంట.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో సామాన్య ప్రజల్లో సంతోషం కనిపిస్తుంటే వైసీపీ నాయకుల్లో భయం కలుగుతొందన్న ఎమ్మెల్యే కందికుంట సుపరిపాలన తొలిఅడుగు ఆరంభం మాత్రమే మలి అడుగు ఆరంభమయ్యేలోపు జగన్ మోహన్ రెడ్డితో పాటు వైసిపి పార్టీ పాతాళానికి పడిపో తుందన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 34 వేల కోట్ల సంక్షేమం అందించి నటువంటి ఏకైక ప్రభుత్వం భారతదేశంలోని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్నటు వంటి కూటమి ప్రభుత్వమన్న ఎమ్మెల్యే కందికుంట పేర్కొన్నారు.విద్యావ్యవస్థలో విప్లవాత్మకమై నటు వంటి మార్పులు తీసుకొచ్చి కిలోల కొద్దీ పుస్తకాలు మోస్తున్న పరిస్థితి నుండి కాపాడి కుంగిపోకుండా నిటారుగా నిలబడి చదువుకునే పరిస్థితులు కల్పించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేనన్న ఎమ్మెల్యే కందికుంట.చంద్రబాబు ప్రభుత్వం తమ పాలనను ప్రజలకు ప్రత్యక్షంగా వివరించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టము అని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో అమలైనసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలనురాష్ట్రవ్యాప్తంగాప్రతి నియోజ కవర్గంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. 'సూపర్ 6' హామీల అమలు, కీలక పథకాలు, ప్రాజెక్టుల పురోగతి,చేసినఅభివృద్ధితదితరఅంశాలపై కరప త్రాలు పంపిణీ చేశారు. అంతేకాదు వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. గత ఏడాది చేసిన పనులనుప్రజలముందుంచటంతోపాటు చేయ బోతున మంచిపై అవగాహన కల్పించి ప్రజలకు అన్ని రకాలసంక్షేమపథకాలుఅందిస్తా మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కా ర్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి. కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్. బహుద్దిన్. బం గారుకృష్ణమూర్తి.కూటమినాయకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో బోయలపల్లి సర్పంచ్ హనుమంత రాయుడు మృతి

**కళ్యాణదుర్గంజులై 2 మనంన్యూస్ :** వైయస్సార్సీపీ పార్టీ యువ నాయకులు హనుమంత రాయుడుకు ఘన నివాళులర్పించి పాడే మోసిన కళ్యాణదుర్గం ఎంపిపి ఆంజనేయులు హులికల్లు మల్లి నారాయణపురం ఎంపీటీసీ సతీష్ కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణదుర్గం మండలం బోయలపల్లి గ్రామానికి చెందినవైఎస్ఆర్కాంగ్రెస్పార్టీయువ నాయకుడు హనుమంతరాయుడు నిన్నటి రోజునకళ్యాణదుర్గంరింగ్రోడ్మీదజరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఇంటి వద్ద ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకుప్రగాఢసానుభూతినితెలియజేస్తూకుటుంబాన్నిఅన్నివిధా లు గాపార్టీఆదుకుంటుందనిమండలఅధ్యక్షులు అంజి తెలియజేయడం జరిగింది



# వైసీపీ చేసింది తక్కువ.. చేసుకున్న ప్రచారం ఎక్కువ

- 2019 ఎన్నికల్లో తాము చేసిందిది ప్రజలకు చెప్పుకోకనే ఓటమి చూశాం
- ధర్మవరంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్
- ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించిన దేశం నేత పరిటాల శ్రీరామ్



**ధర్మవరం జులై 02 మనం న్యూస్ :** గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మంచి గోరంత అయితే వారు చెప్పుకుంది కొండంతయని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ధర్మవరంలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై స్థానిక శ్రీమారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఆయన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, పట్టణంలోని నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉండేదన్నారు.వాటిని అధిగమించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు గతంలో ఎప్పుడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కానీ ఎన్నికల సమయానికి మనం అది సరిగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోవడం వలనే ఆ రోజు ఓటమిని చవి చూశామన్నారు. కానీ అలాంటి తప్పు మరోసారి జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ ఏడాది కాలంలో మెగా డీఎస్సీ మొదలుకొని అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు 4వేలకు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి ఎన్నో అమలు చేశారన్నారు. దీంతో పాటు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇప్పటికే లక్షలాదిగా ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. ఇంత మంచి చేసినప్పుడు మనం ప్రజల వద్దకు వెళ్లి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది తర్వాత మనం ప్రజల్లోకి వెళ్లే అవకాశం వచ్చింద న్నారు .ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచి గురించి చెప్పడానికి మనం వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో బూత్ ఇన్ ఛార్జిలది చాలా కీలక పాత్ర అన్నారు. ఒక్కో బూత్ ఇన్ ఛార్జి కనీసం రోజుకు 50కుటుంబాల వద్దకు వెళ్లాలన్నారు. నాలుగైదు నిమిషాలు మాట్లాడి వారికి అందిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. ఇలా రోజుకి 50 చొప్పున పూర్తి చేస్తే తమ



బూత్ మొత్తం ఆరేడు రోజుల్లో పూర్తి చేయవచ్చన్నారు. అందుకే కార్యక్రమం ప్రారంభించిన రోజు నుంచి 10రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా ఉన్నా.. చేయలేమనుకున్నా దీని నుంచి తప్పుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. కనుక కార్యకర్తలందరూ సీరియస్ గా తీసుకోవాలన్నారు. గ్రామ, క్లస్టర్, మండల ఇన్ ఛార్జిలు కూడా ఇందులో పాల్గొనాలన్నారు. కేవలం చేసింది చెప్పడమే కాకుండా రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తామన్నది కూడా ప్రజలకు వివరించాలన్నారు. అంతే కాక ప్రజలకు పథకాలు అందకపోతే.. ఎందుకు అందలేదు దీనిని ఎలా పరిష్కరించాలన్నది కూడా పరిశీలించాలన్నారు.ఈ బాధ్యత కూడా మనపై ఉంటుందని శ్రీరామ్ పేర్కొన్నారు.

17వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు ప్రారంభం : ధర్మవరం నియోజక వర్గానికి సంబంధించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 17వ వార్డు నుండి పరిటాల శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీరామ్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు. అలాగే ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కొన్ని చోట్ల సంక్షేమ పథకాలు అందలేదని చెప్పగా.. ఆసమస్యలను పుస్తకంలో రాసుకున్నారు. మరికొన్ని చోట్ల సమస్యల్ని కూడా ప్రజలు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగా కొందరికిపథకాలుఅందలేదన్నదితమదృష్టికి వచ్చిందన్నారు.సంబంధితఅధికారులతో మాట్లాడి వారికి పథకాలు అందేలాచూస్తామన్నారు.ముఖ్యంగాపింఛన్లు, తల్లికి వందనం పథకాల విషయంలో ప్రజలు పూర్తిగా సంతృప్తిగా ఉన్నారన్నారు. అయితే ఇంకా నాలుగేళ్లలో ధర్మవరంలో చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని శ్రీరామ్ అన్నారు.



# బుద్ధి ఉన్నవారు ఎవరూ మాజీ సీఎం ను అలా మాట్లాడరు

### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలపై నగర మేయర్ వసీం ఆగ్రహం

**అనంతపురం జులై 02 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం టి.డి.పి.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నీకు బుద్ధి ఉందా అంటూ ఆయన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని బుద్ధి ఉన్న వారు ఎవరు మాజీ ముఖ్యమంత్రిని అలా మాట్లాడారని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. బుధవారం అనంతపురం లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ ఓ మాజీ సీఎం ను ఇష్టారాజ్యాంగ మాట్లాడుతున్న ఎమ్మెల్యేకు బుద్ధి ఉందా అని ప్రజలు చర్చించు కుంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో కేవలం సచివాలయాల ద్వారానే 1,20,000 మందిని సచివాలయం ఉద్యోగులుగా నియమిస్తే ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అంటున్నారంటే అసలు ఎమ్మెల్యేకు పరిజ్ఞానం ఉందా అని సచివాలయం ఉద్యోగులు కూడా అనుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.గత నాలుగు రోజుల నుంచి ఉద్యోగుల బదిలీలు నిర్వహిస్తున్నారే కనీసం అప్పుడైనా తెలుసుకోవాల్సిందన్నారు. ఎవరి హయాంలో సచివాలయ ఉద్యోగులను నియమించారన్నది తెలుసుకొని ఉంటే ఎవరికి బుద్ధి ఉందో తెలిసేదన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు ప్రతినెలా క్రమం తప్పకుండా వాలంటీర్లను ఇళ్ల వద్దకు పంపి పింఛన్ అందజేసేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ప్రవేశపెట్టిన విధానాన్ని మీరు కూడా కొనసాగిస్తూ సచివాలయం ఉద్యోగులచే ప్రతినెల పింఛను ఇస్తున్నారని అది కూడా ఏదో కొత్త కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతినెల పింఛన్ ఇవ్వడానికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరము దాటుతున్నా ఇప్పటిదాకా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక విమర్శలతో కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. నిజంగా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే ఎందుకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని మీరే మీ ముఖ్యమంత్రిని ప్రశ్నించాలని మేయర్ హితవు పలికారు. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని జగన్మోహన్ రెడ్డి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని చేపడితే మీకు భయం వేసి ఆయనపై ఎదురు దాడికి దిగుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీకి క్యాలెండర్ ప్రకారం కుల, మత,పార్టీ తారతమ్యం లేకుండా నేరుగా ఖాతాల్లోకి జమ చేసే వారన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం అని చెప్పి ఇప్పటిదాకా చాలామందికి డబ్బులు పడకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడానికి సంవత్సరం అవుతున్న ఇంకా వాయిదాలతో కాలయాపన చేస్తున్నారన్నారు.ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎదురు చూస్తున్నారన్నారు. గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అంటున్నారే గాని ఎందుకు సమయానికి డబ్బులు వేయడం లేదని ఆయన నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోనే రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు.అసలు ఆంధ్రప్రదేశ్లో




అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడుస్తోందా, లేక రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందా అన్న ప్రశ్న ప్రజల్లో ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిరోజు ఏదో ఒక డైవర్షన్ రాజకీయం చేస్తూ కక్ష సాధింపు చర్యలతో పాలన కొనసాగిస్తున్నారన్నారు.

**టి.సి పోయినది**

**నేను ఆర్.వినయ్ కుమార్ తండ్రి జిఎస్ రవికుమార్. మద్దనకుంట పంచాయతీ,పుల్లీకుంట గ్రామం,అమరాపురం మండలం.శ్రీ సత్య సాయి జిల్లా అమరాపురం మండలం ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నాను.తన 10వ తరగతికి సంబందించిన ట్రాన్స్ పర్ సర్టిఫికెట్ (టిసి) ఒరిజినల్ నేను అమరాపురం నుంచి మడకశిరకు బస్‌లో ప్రయాణం చేస్తుండగా టీసీ పోగొట్టుకుని పోయినది. కావున ఎవరికైనా దొరికితే దయచేసి పై చిరునామాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.లేదా మా నంబర్‌కు కాల్ చేయండి: 9441165309.**

# బీజేపీలో కొత్త జోష్.. ప్రముఖ న్యాయవాదుల చేరికతో ఉత్సాహం

### బలమైన నాయకత్వమే బీజేపీ విజయ రహస్యం ▪ రాష్ట్రానికి ఆదర్శంగా ధర్మవరంలో అభివృద్ధి కార్యక్రమాలు ▪ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం, జూలై 02 మనం న్యూస్:** ధర్మవరం పట్టణం 9వ వార్డుకు చెందిన ప్రముఖ న్యాయవాదులు రామానాయుడు, రంజిత్ లు బుధవారం వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.. ఇంత సమగ్ర అభివృద్ధిని చూచి ఆకర్షితులైన రామానాయుడు, రంజిత్ లు బీజేపీలో చేరడం జరిగిందన్నారు.ధర్మవరం పట్టణం లోని బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్‌ను మంత్రి సత్య కుమార్ మంజూరు చేయించారన్నారు. పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడనుందని హరీష్ బాబు పేర్కొన్నారు. అదేవిధంగా, బత్తలపల్లి మండలంలో వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం భూముల పరిశీలన పూర్తయ్యిందన్నారు.రైతులకు శాస్త్రీయ పద్ధతులు అందించేందుకు ఇది ఎంతో ఉపయోగ పడనుందని చెప్పారు. ధర్మవరం హస్తకళల అభివృద్ధికి దోహదపడే విధంగా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ టెక్నాలజీ సపోర్ట్ స్కీం ఫర్ హ్యాండీక్రాఫ్ట్ సెక్టార్ కింద ముడి పదార్థాల డిపో ఏర్పాటుకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ మే13న అధికారికంగా ఉత్తరం రాశారని, దానిని సంబంధిత శాఖలకు చర్యలు తీసుకునేలా పంపినట్లు హరీష్ బాబు వెల్లడించరన్నారు.మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రోత్సహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నాయన్నారు. త్వరలో మరెంతోమంది నాయకులు, ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరబోతున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల బీజేపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే సుపరిపాలనలో తొలి అడుగు





తల్లికి వందనం అందేలా చేస్తున్న కార్యక్రమం, అన్ని రకాల పెన్షన్లు లబ్ధిదారులకు అందే విధంగా చేస్తున్న ఏర్పాట్లు, అన్నదాతల కోసం "అన్నదాత సుఖీభవ", బీసీల కోసం ప్రత్యేక చట్టాలు, మైనారిటీల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. అలాగే శుభ్రతపై ప్రజల్లో చైతన్యం పెంచుతూ – ప్లాస్టిక్ నిషేధం, ఆరోగ్యకరమైన జీవన శైలి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశం ఇచ్చారు. మన గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందేందుకు ఇదే సరైన దిశలో వేసిన తొలి అడుగు అంటూ ప్రజలం దరికీ తెలియజేశారు. గ్రామ ప్రజలు ఎంతో ఘనంగా అపూర్వంగా స్వాగతం పలికి వారి అభిమానాన్ని తెలియజేశారు. పెళ్లిరోజు కార్యక్రమం ఒక పండగల ప్రజలు ఎంతో సంతోషంగా నిర్వహించడం, నాయకులలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి,టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు, దిసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరస నాయుడు,రామలింగారెడ్డి,ఇల్లూరు రామాంజ నేయులు, గుర్రం ఆదినారాయణ, గేటు కృష్ణారెడ్డి, కన్వీనర్ పాండు, బాలకృష్ణ, గుత్తా హరి, గుర్రం ఆదినారాయణ, డేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు.





## నిబంధనలు పాటించని ప్రైవేట్ కాలేజీలు

ఒక చోట అనుమతి పొంది, మరో చోట కళాశాలలను నిర్వహిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని టీవీ టవర్ వద్ద ఉన్న ఒక కాలేజీ ఇంటర్మీడియట్ బోర్డు తో సంబంధం లేకుండా కళాశాల నిర్వహించడం విశేషం. ఇంటర్మీడియట్ బోర్డుతో సంబంధం లేకుండా జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యం నిబంధనలను ధిక్కరించి ఎటువంటి అనుమతులు లేకుండా బోర్డులు ఏర్పాటు చేసుకొని తరగతులు నిర్వహిస్తోంది. ఈ కళాశాల వెనుక ఉన్న రాజకీయ నాయకుడు ఎవరనేది మరొక కథనంలో పాఠకులకు వివరిస్తాం. అదేవిధంగా అనేక శ్రీకంఠం సర్కిల్ లో ఉన్న ఒక ప్రధాన భవనం ఐదో అంతస్తు లోపల నిర్వహిస్తున్న కళాశాలలో ఉన్న బోర్డులకు, ఆర్.ఐ.ఓ కార్యాలయం ఇచ్చిన జాబితాలోని పేరుకు పొంతన లేదు. కొన్ని కళాశాలల గురించి ఇటీవల ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారుల దృష్టికి తీసుకురాగా విచారించి బోర్డుకు పంపుతామని తెలిపారు. ప్రతి రోజు ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలపై పూర్తి ఆధారాలతో నేటి నుంచి మనం పత్రికలో ప్రత్యేక కథనాలు పాఠకులకు అందించనున్నాం.

## గూగూడులో విస్తృతంగా పర్యటించిన ఎంపి అంబిక

**నార్పల జులై 2 మనంన్యూస్ :** గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం గూగూడు గ్రామంలో అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ విస్తృతంగా పర్యటించాడు. ఇందులో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించగా కాలనీ ప్రజలు మురుగునీటి కాలవ సమస్య పరిష్కరించాలని ఎంపీ నీ కోరారు. స్పందించిన ఎంపీ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు త్వరితగతిన తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించాడు



## బీసీ విద్యార్థులకు సీట్లు పెంచండి



**అనంతపురం జులై 2 మనంన్యూస్** : జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారికి ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. జిల్లాలోని క్లోజ్ అయిన వసతి గృహాలను అవసరం ఉన్న చోట అందుబాటులోకి తేవాలని, అదేవిధంగాగుత్తిపట్టణంలో ప్రీ మెట్రిక్ బాలికల గృహాన్ని ఏర్పాటు చేయాలని, అనంతపురం నగరంలో ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, పాఠశాల కళాశాలలకు అనుకూలంగా వసతి గృహాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్విఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బిసి చక్రధర్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్, బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు అశ్వర్థ, పార్థు, నరేష్, తేజ, అంజి పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య విద్య ద్వారా నిపుణులను తయారు చేయడమే లక్ష్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం జులై 02 మనంన్యూస్ప్రతినిధి :** నాణ్యమైన వైద్య విద్య ద్వారా వైద్య నిపుణులను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం విజయవాడ లోని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ విశ్వ విద్యాలయంలో జరిగిన సమగ్ర సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విశ్వ విద్యాలయం క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఇది శాస్త్రీయ విద్యా వృద్ధికి మరొక ముందడుగని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూక్యాంపస్ అభివృద్ధిలో భాగంగా ఎగ్జిక్యూటివ్ హాల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.డిజిటల్, పరిపాలనా, విద్యా సంస్కరణలపై ఆయన సమీక్ష చేశారు.నాణ్యమైన వైద్య విద్య అందిస్తున్న అధ్యాపకుల్ని ఆయన అభినందించారు.అంతర్జాతీయ పోటీకి తగిన మార్గదర్శకాలు,విద్యా పునర్నిర్మాణం,ఆరోగ్య సంరక్షణ రంగం సమగ్రతకు దోహదపడే కోర్సులతో వైద్య విద్యను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 400 అనుబంధ కళాశాలలతో వైద్య విద్య విస్తరించడం జరిగిందన్నారు. నెట్‌వర్క్‌విశ్వవిద్యాలయంలో శ్రేష్ఠత, మానవతావాదం, నైపుణ్యం, సామాజిక బాధ్యతను



తెలియజేస్తున్నారన్నారు.డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ కేవలం ఒక విద్యాసంస్థ కాదని,ఇది ఆరోగ్య రంగంలో సంస్కరణలకు చిహ్నమన్నారు. నాణ్యమైన వైద్య విద్య, పరిశోధన, శిక్షణ ద్వారా సామాజికంగా బాధ్యతాయుత నిపుణులను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## వైసిపి నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శ



**పెనుకొండ జూలై 2 మనంన్యూస్ :** పట్టణంలోని దర్గాపేటలో నివాసం ఉంటున్నవైసిపినాయకుడు ఇస్మాయిల్ భార్య ప్రమాదవశాత్తు గాయపడటంతో విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి షాహిదాను మరియు ముస్లిం మైనారిటీ నాయకుడు ఖాజాపీర్ సోదరుడు భాషను సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మరియు రాష్ట్ర వాల్మీకి విభాగం అధ్యక్షుడు పొగాకు రామచంద్ర పరామర్శించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, కొండల రాయుడు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులపై పని భారం పెంచడం సరికాదు

– ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి



**అనంతపురం, జులై 02 మనంన్యూస్ :** ప్రభుత్వం నూతనంగా తీసు కొచ్చిన విద్యాశక్తి ప్రోగ్రాంను బడి పని వేళల తర్వాత ఉపాధ్యాయుల పైన రుద్దడం సరికాదని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా పాఠశాలలు ప్రారంభం అయిన వెంటనే ఇలాంటి ప్రక్రియ చేపట్టడం వలన దీర్ఘ కాలిక వ్యాధులతో ఇబ్బంది పడే ఉపాధ్యాయులపై తీవ్ర మానసిక ఒత్తిడి ఏర్పడి ప్రభుత్వంపై నెగిటివ్ ప్రభావం ఏర్పడి రెగ్యులర్ బోధనకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని, దీనిని తప్పకుండా విద్యాశాఖ విరమించుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి మాట్లాడుతూ.. గత ఏడాదిలో పదవ తరగతికి వంద రోజుల కార్యచరణ చేసిన ఉపాధ్యాయులకు ఇంత వరకు సీసీఎల్ వాడుకోటానికి ఉత్తర్వులు ఇవ్వలేదు. పలు దఫాలుగా సంఘ పక్షాన డీఈఓకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ పలు దఫాలుగా గుర్తు చేసినప్పటికీ త్వరలో ఉత్తర్వులు ఇస్తామని చెపుతున్నారే తప్ప ఇవ్వలేదన్నారు. అలాగే ఎన్నికల్లో, ఎస్ఎస్సీ సప్లిమెంటరీ పరీక్షలలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కొన్ని మండలాలలో, ఉన్నత పాఠశాలలో వాటిని ఇంత వరకు ఎస్ఆర్‌లలో నమోదు చేయలేదని, వాటికి కూడా ఉత్తర్వులు ఇవ్వాలని డీఈఓకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ పలు దఫాలుగా అభ్యర్థనలు ఇచ్చినప్పటికీ మరీ ఇస్తామని చెపుతున్నారే తప్ప ఇవ్వలేదన్నారు. డీఈఓ ఇప్పటికైనా తప్పక ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు కోరారు.

## ఎస్విఐటీ కి స్వయం ప్రతిపత్తి హోదా

**రాప్తాడు, జులై 2, మనం న్యూస్:** రాప్తాడు మండలం హంపాపురం ఎస్వి ఐటి ఇంజనీరింగ్ కళాశాలకు జేయన్‌టీ యూ కళాశాల ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి హోదా కల్పించినట్లు వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు తెలిపారు. ఎస్విఐటి కళాశాల కరస్పాండెంట్ వి. బి. ఆర్. శర్మ, చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి,వైస్‌చైర్మన్‌వెన్నపూసరవీంద్రారెడ్డి,మాట్లాడుతూకళాశాలకు అటానమస్‌హోదారావడంఆనందంగాఉందిఅనిఅన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అంది స్తామన్నారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

